# KEY ANSWERS

తరగతి : 9 | విషయం : తెలుగు ప్రథమ భాష | 9/7

| ప్రశ్న సంఖ్య | ఉత్తరం | ఉత్తరం వివరాలు | అంక విభజన |
|---|---|---|---|
| | | I. సరియైన జవాబును ఎన్నుకొని రాయడం.<br>ప్రతి ప్రశ్నకు 1 మార్కు | (6×1=6) |
| 1 | B | సవర్ణదీర్ఘ సంధి | 1 |
| 2 | D | ద్వంద్వ సమాసం | 1 |
| 3 | A | ప్రథమా | 1 |
| 4 | C | భ గణం | 1 |
| 5 | D | విలాసం | 1 |
| 6 | B | పలక | 1 |
| | | II. క్రింది వాటికి పద సంబంధాలను రాయడం.<br>ప్రతి ప్రశ్నకు 1 మార్కు. | (4×1=4) |
| 7 | | ఆకసం | 1 |
| 8 | | అగమ్యం | 1 |
| 9 | | భూమి | 1 |
| 10 | | పనిని తెలుపును | 1 |
| | | III. క్రింది వానికి ఒక వాక్యంలో జవాబులు రాయడం. | (7×1=7) |
| 11 | | మకర సంక్రాంతి లక్ష్మి హేమంత వీధిలో వచ్చింది. | 1 |
| 12 | | శ్రీకృష్ణుడు పారిజాత పుష్పాన్ని రుక్మిణికి ఇచ్చాడు. | 1 |
| 13 | | హరికథ పితామహుడు ఆదిభట్ల నారాయణ దాసు | 1 |
| 14 | | శబ్ద తీవ్రతను కొలిచే సాధనం డెసిబల్స్ | 1 |

## KEY ANSWERS

తరగతి : 9 | విషయం : తెలుగు ప్రథమ భాష | 9/7

| ప్రశ్న సంఖ్య | ఉత్తరం | ఉత్తరం వివరాలు | అంక విభజన |
|---|---|---|---|
| 15 | | కాకి తన కష్టాన్ని నక్కతో చెప్పుకొనింది | 1 |
| 16 | | వ్యాయామం వలన మనిషికి దేహారోగ్యం కలుగుతుంది | 1 |
| 17 | | రఘువంశాన్ని కాళిదాసు రాశారు. | 1 |
| | | IV. మూడు లేదా నాలుగు వాక్యాలలో జవాబులు రాయడం. | (10×2=20) |
| 18 | | నాటి విద్యార్థి ఉదయాన్నే లేచి తల్లిదండ్రులకు నమస్కరించేవాడు. తర్వాత స్నానం చేసి నుదుటి పై బొట్టు పెట్టుకొని చక్కగా ముస్తాబయి పలక బలపం చేతబట్టి బడికి వెళ్ళేవాడు | 2 |
| 19 | | శ్రీకృష్ణుడు రథము పై చంచలమైన మనస్సుతో సత్యభామ మందిరమునకు వచ్చాడు. కలకలముతో రగులుతున్న ఆ మందిరమంతా అలంకారరహితమై చినబోయింది. | 2 |
| 20 | | ముక్కారు పంటలు పండే పొలాలకు పాలిచ్చే పశువులకు. అన్ని కాలాలలోను ప్రవహించే జీవనదులకు వన్యజీవులకు నిలయమై మనకు వన్య సంపద నిచ్చెడి గొప్ప కొండలకు కోనలకు పవిత్ర దేవాలయాలకు పుణ్యస్థలాలకు నిలయమై తెలుగు తల్లి వెలసివుంది. | 2 |

## KEY ANSWERS



తరగతి : 9 విషయం : తెలుగు ప్రథమ భాష

| ప్రశ్న సంఖ్య | ఉత్తరం | ఉత్తరం వివరాలు | అంక విభజన |
|---|---|---|---|
| 21 | | అడవిలో ఒంటరిగా ఎండలో మండుతున్న శివుణ్ణి ఒప్పించి తన ఊరికి తీసుకెళ్ళడానికి నానా విధాలుగా బ్రతిమలాడాడు. ఒంటరిగావున్న శివుణ్ణి చూసి తోటి సోదరులతో గాని, పార్వతితో గాని ఊరిజనాలతో గాని, ఏదైనా గొడవపడి లేదా అలిగివచ్చితివేమో చెప్పమని, నీ అలక నేను తీరుస్తానని భక్త కన్నప్ప చెప్పాడు | 2 |
| 22 | | అల్లూరి సీతారామరాజు చదువుకోవడానికి అనేక కష్టాలు అనుభవించాడు. ఆయన భీమవరం, నరసాపురం, రాజమండ్రి, విశాఖపట్టణాలలో తన పినతండ్రి, పెదనాయన యిండ్లలో ఎన్నో కష్టాలు పడి నాల్గవ ఫారం వరకు చదివాడు. | 2 |
| 23 | | నాటక ప్రదర్శన కాలంలో అప్పుడప్పుడు పొరబాట్లు గాని, తప్పిదాలు గాని ఉత్పతిల్లుతూ ఉంటాయి. ఇవి ఆ నాటక సంఘాల వారి అతి శ్రద్ధ వల్ల గాని లేక భయం వల్లగాని, అశ్రద్ధవల్ల గాని ఇలాంటివే మరికొన్నింటివల్ల గాని కలుగుతూ ఉంటాయి. వాటిని ఆ నాటక కథానుగుణ్యంగా నటులు సరిదిద్దు కొంటూవుంటే ఔచిత్యానికి భంగం కలగకుండా ఉంటుంది. సాధ్యమైనంతవరకు నటులు సరిదిద్దుకోవలసిన బాధ్యత ఉంటుంది. | 2 |
| 24 | | గాలి కాలుష్య నిర్మూలనానికి వృక్షాల పెంపకమే తిరుగులేని పద్ధతి. ప్రతి ఇంటి ముందు వృక్షాలను పెంచి గాలి కాలుష్యాన్ని నివారించుకోవచ్చు. | 2 |

## KEY ANSWERS



తరగతి : 9 విషయం : తెలుగు ప్రథమ భాష

| ప్రశ్న సంఖ్య | ఉత్తరం | ఉత్తరం వివరాలు | అంక విభజన |
|---|---|---|---|
| 25 | | యమునా తీరంలో ఒక వనమున మఱ్ఱి మాను పై గూడు కట్టుకొని నివసించుచుండిన కాకి గ్రుడ్లను ఒక త్రాచు పాము తినివేయుచుండు. | 2 |
| 26 | | శ్రీనివాస రామానుజన్ తల్లిదండ్రులు శ్రీనివాస అయ్యంగార్, కోమలమ్మాళ్‌లు | 2 |
| 27 | | పాండవులు ధృతరాష్ట్రున్ని కోరిన ఐదూళ్ళు<br>1. ఇంద్రప్రస్థము<br>2. వృకప్రస్థము<br>3. జయంతము<br>4. వారణావతము<br>5. కౌరవులకు ఇష్టమొచ్చిన ఏదేని ఒక ఊరు. | 2 |
| | | V. క్రింది కవుల కాలము, బిరుదము మరియు రచనాదులను తెల్పడం. | (2×3=6) |
| 28 | | కవి నంది తిమ్మన<br>కాలము : 16 వ శతాబ్దం<br>రచన : పారిజాతాపహరణం<br>విశేషాంశాలు : ఈయనను ముక్కు తిమ్మన అని కూడా అంటారు. అష్టదిగ్గజ కవులలో ఒక్కడు. | 3 |
| 29 | | రచయిత : పరవస్తు చిన్నయ సూరి<br>కాలము : 19వ శతాబ్దము<br>జన్మస్థలం : శ్రీ పెరంబుదూర్<br>బిరుదు : సూరి<br>రచనలు : శబ్ద లక్షణ సంగ్రహం, ఆంధ్రభాషాను శాసనం, అక్షరగుచ్ఛం, బాల వ్యాకరణం, నీతి చంద్రిక మొ॥ | 3 |

## KEY ANSWERS

తరగతి : 9 విషయం : తెలుగు ప్రథమ భాష 

<table>
<tr><th>ప్రశ్న సంఖ్య</th><th>ఉత్తరం</th><th>ఉత్తరం వివరాలు</th><th>అంక విభజన</th></tr>
<tr><td></td><td></td><td>VI. పద్య పాదమునకు గురు లఘువులు గుర్తించి గణ విభజన చేసి, వాటి లక్షణాలను తెల్పడం.</td><td>(1×3=3)</td></tr>
<tr><td>30</td><td></td><td>
<table>
<tr><td>భ</td><td>ర</td><td>న</td><td>భ</td><td>భ</td><td>ర</td><td>వ</td></tr>
<tr><td>U I I</td><td>U I U</td><td>I I I</td><td>U I I</td><td>U I I</td><td>U I U</td><td>I U</td></tr>
<tr><td>నీరము</td><td>తప్తలో</td><td>హాముున</td><td>నిల్చియ</td><td>నాముక</td><td>మై నశిం</td><td>చు నా</td></tr>
</table>
ఇది ఉత్పలమాలకు చెందిన పాదము.<br>1) దీనియందు వరుసగా<br>భ,ర,న,భ,భ,ర,వ అను గణములు<br>కలవు.<br>2) ప్రతి పాదమునందు 20 అక్షరాలు<br>కలవు.<br>3) 1-10 అక్షరాలకు యతి మైత్రి కలదు.<br>4) ప్రాసనియమం కలదు.<br>5) నాలుగు పాదములైతే ఒక<br>పద్యమగును.<br>6) ఇది వృత్తమునకు చెందినది.</td><td>3</td></tr>
<tr><td></td><td></td><td>VII. క్రింది వాక్యమునకు అలంకారము వివరించడం.</td><td>(1×3=3)</td></tr>
<tr><td>31</td><td></td><td>ఇది ఉపమాలంకారానికి చెందినది<br>ఉపమేయం – సీతముఖము<br>ఉపమానం – చంద్ర బింబము<br>ఉపమావాచకం – వలె<br>సమానధర్మం – అందంగా ఉంది<br>ఉపమానోపమేయములకు మనోహరమైన పోలికను<br>వర్ణించుటను ఉపమాలంకారమంటారు.</td><td>3</td></tr>
<tr><td></td><td></td><td>VIII. క్రింది సామెతను వివరించడం.</td><td>(1×3=3)</td></tr>
<tr><td>32</td><td></td><td>నిర్వచనము – 1 మా<br>ఉదాహరణ – 1 మా<br>విశిష్టతకు – 1 మా</td><td>3</td></tr>
</table>

## KEY ANSWERS

తరగతి : 9 | విషయం : తెలుగు ప్రథమ భాష | 9/7

| ప్రశ్న సంఖ్య | ఉత్తరం | ఉత్తరం వివరాలు | అంక విభజన |
|---|---|---|---|
| | | IX. క్రింది వానికి సందర్భములను వివరించడం. | (6×3=18) |
| 33 | | పరిచయం : శ్రీనాథుడు రచించిన కాశీవైభవం పాఠం లోనిది.<br>సందర్భం : అగస్త్యుడు వ్యాసునితో పలికిన సందర్భంలోనిది.<br>వివరణ : గంగా నదిలోని ఇసుక తిన్నెలను, ఐదు కోసుల విస్తీర్ణం గల కాశీ నగరాన్ని వదలి ఎలా వచ్చావని అగస్త్యుడు, వ్యాసున్ని ప్రశ్నించాడు. | 3 |
| 34 | | పరిచయం : తుమ్మల సీతారామ మూర్తి చౌదరిగారు రచించిన సంక్రాంతి పాఠంలోనిది.<br>సందర్భం : కవి పాఠకులకు తెలుపుతున్న సందర్భంలోనిది.<br>వివరణ : పంట కళ్ళాలను ఒబ్బిడి చేయడానికి పలుచని మబ్బుల గొడుగు నీడలో సంపదల సముద్రం వలె మకర సంక్రాంతి లక్ష్మి హేమంత వీధిలో కదలి వచ్చింది. | 3 |
| 35 | | పరిచయం : కప్పగల్లు సంజీవ మూర్తి రావుగారు రచించిన విద్యార్థి పాఠంలోనిది.<br>సందర్భం : నేటి విద్యార్థిని గూర్చి కవి తెలుపుతున్న సందర్భంలోనిది.<br>వివరణ : బడిలో తన భాషకు ఏ మాత్రం సరిపడని విధం గా అక్షరాభ్యాసం చేస్తాడు. ఒక్క సంవత్సరంలో చదివే ఆ చదువును మూడు సంవత్సరాలకు గాని నేర్వలేడు. | 3 |
| 36 | | పరిచయం : పై వాక్యం నాయని కృష్ణకుమారి రచించిన కాశ్మీర దర్శనం పాఠంలోనిది.<br>సందర్భం : రచయిత్రి కాశ్మీరుకు వెళ్ళిన సందర్భంలోనిది.<br>వివరణ : వేడి టీ ప్రయాణం శ్రమ చేత వడలిన దేహాల్లో చురుకుదనం నింపేది. దార్లో ఎక్కడైనా టీ ధర ముప్పై పైసలే. మాకు వేడి టీ తప్ప ఇతర వస్తువుల మీద ధ్యాస లేదు. | 3 |

## KEY ANSWERS



| ప్రశ్న సంఖ్య | ఉత్తరం | ఉత్తరం వివరాలు | అంక విభజన |
|---|---|---|---|
| 37 | | పరిచయం : పై వాక్యం మాడపాటి హనుమంతరావు గారు రాసిన రాణిరుద్రమ దేవి పాఠంలోనిది.<br>సందర్భం : యమున రుద్రమ దేవితో పలికిన సందర్భంలోనిది.<br>వివరణ : రుద్రమ దేవుడు వచ్చిన నాడే వెడలిపోక దినములు గడుస్తున్నా అతని ఉనికి యమున దుఃఖ సముద్రమును క్షోభింప చుండెను. చివరికి ఆమె దుశ్చేష్టమూలముగ నా పచ్చని కాపురము పాడైపోవు పరిస్థితికి తెచ్చావు. ఆ విధంగా మా దాంపత్య సుఖమును దగ్ధము చేసి అంతటితో పోక మళ్ళీ ఇక్కడకు వచ్చి మమ్ము వేదించుట నీకు న్యాయమా ? అని యమున కఠిన వాక్యములు పలికినది. | 3 |
| 38 | | పరిచయం : పై వాక్యం టి. శాంతాదేవి రాసిన శ్రీనివాస రామానుజన్ పాఠంలోనిది.<br>సందర్భం : శ్రీనివాస రామానుజన్ బాల్యం గూర్చి రచయిత్రి తెలుపుతున్న సందర్భంలోనిది.<br>వివరణ : పువ్వు పుట్టగానే పరిమళిస్తుందన్నట్లు చిన్న నాటనే గణితంలో ప్రతిభను ప్రదర్శించాడు. పై తరగతి పిల్లలు కూడా ఇతనితో లెక్కలు చెప్పించుకొనేవారు. | 3 |

## KEY ANSWERS

తరగతి : 9 విషయం : తెలుగు ప్రథమ భాష 

| ప్రశ్న సంఖ్య | ఉత్తరం | ఉత్తరం వివరాలు | అంక విభజన |
|---|---|---|---|
| | | X. పద్య సారాంశం రాయడం. | (1×4=4) |
| 39 | | లీలావనంలో మా లోపాముద్ర నాటిన మల్లె తీగలకు పూసిన పూలను వినాయకుడు, శివుని శిరములకు సమర్పిస్తున్నారా ? అని అగస్త్యుడు వ్యాసున్ని ప్రశ్నించాడు. | |
| | | XI. పద్యమును పాదభంగం లేకుండా రాయడం. | (1×4=4) |
| 40 | | ప్రతిపాదమునకు 1 మార్కు<br>మొత్తము – 4 మార్కులు<br>విద్య నిగూఢ గుప్త మగు విత్తము రూపము పూరుషాళికిన్<br>విద్య యశస్సు, భోగకరి, విద్యగురుండు విదేశ బంధుడున్<br>విద్య విశిష్ట దైవతము విద్యకు సాటి ధనంబు లేదిలన్<br>విద్య నృపాల పూజితము, విద్యనెరుంగని వాడు మర్త్యుడే<br>(లేదా)<br>నోచిన తల్లిదండ్రికి దనూభవు డొక్కడే చాలు మేటిచే<br>జాచని వాడు, వేరొకడు చాచిన లేదనకిచ్చు వాడు, నో<br>రాచి నిజంబు పలుకాడని వాడు, రణంబులోన మేన్<br>డాచని వాడు భద్రగిరి దాశరథీ కరుణా పయోనిధీ ! | 4 |

## KEY ANSWERS

తరగతి : 9 విషయం : తెలుగు ప్రథమ భాష 

| ప్రశ్న సంఖ్య | ఉత్తరం | ఉత్తరం వివరాలు | అంక విభజన |
|---|---|---|---|
| | | XII. ఎనిమిది లేదా పది వాక్యాలలో జవాబులు రాయడం. | (2×4=8) |
| 41 | | విషయానికి – 3 మార్కులు<br>సాహిత్యానికి– 1 మార్కు<br>మొత్తం – 4 మార్కులు<br>బ్రహ్మంతో నిండిన ఈ లోకంలో భేదాలు లేవు. వేటినీ వేరు చేసి చూడకూడదు. ఇందులో హెచ్చు తగ్గులు లేవు. ప్రాణులంతా ఒక్కటే. అందరికి ఆ శ్రీహరే అంతరాత్మ. రాజు నిద్రా, బంటు నిద్రా ఒక్కటే. తనకే జ్ఞానం ఉందనుకునే బ్రాహ్మణుడు చెప్పులు కుట్టే చండాలుడు తిరిగే నేల ఒకటే. దేవతలకైనా పశుపక్ష్యాదులకైనా కామ సుఖం ఒకటే. పగలూ, రాత్రి ధనవంతుడికీ, పేదవాడికీ ఒకటే. రకరకాల రుచులతో భోజనం చేసే వాడి ఆకలీ, దొరికింది తినేవాడి ఆకలీ ఒకటే. దుర్వాసనను మోసే గాలీ, సువాసనను మోసే గాలి ఒకటే ఏనుగు మీద కాసే ఎండా, కుక్క మీద కాసే ఎండా ఒకటే. పుణ్యాత్ముల్నీ, పాపాత్ముల్నీ సమానంగా కాపాడే శ్రీవేంకటేశ్వరుని నామం ఒకటే అని అన్నమయ్య భావన<br>(లేదా)<br>అన్నమయ్య కాలం నాటి సామాజిక పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని రచనలు సాగించాడు. తెలుగులో తొలిసారిగా వాడుక భాషలో, తెలుగు నుడికారాలతో జానపద బాణీలలో కీర్తనలు రాశాడు.<br>అన్నమయ్య వేంకటేశ్వరుని భక్తుడు. అన్నమయ్య సంస్థానాలకు దూరంగా ఉండి వైష్ణవ మతాన్ని ప్రచారం చేసి, సర్వమానవ సమానత్వాన్ని ప్రబోధించాడు. | 4 |

| ప్రశ్న సంఖ్య | ఉత్తరం | ఉత్తరం వివరాలు | అంక విభజన |
|---|---|---|---|
| 42 | | చిత్రములోని కళారూపం యక్షగానం.<br>మన ప్రాచీన కళారూపాల్లో అతి ప్రాచీనమైనది యక్షగానం. జక్కులనే వారు ఈ యక్షగానాలను ప్రదర్శించడం వల్ల జక్కు శబ్దం యక్షుగా మారి జక్కులవారి ప్రబంధానికి యక్షగానం అని పేరు వచ్చింది. దక్షిణదేశంలో యక్షగానాలు వర్ధిల్లాయని పాల్కురికి సోమనాథుడు<br>పండితారాధ్య చరిత్రలో ఉదహరించాడు. యక్షగానాలు కాకతీయ సామ్రాజ్యంలో బహు జనాదరణ పొందాయి. 14 వ శతాబ్దంలోనూ 15 వ శతాబ్దం. ప్రారంభంలోనూ ఉన్న యక్షగానాలను గురించి శ్రీనాథుడు పొగిడాడు. విజయ నగర రాజుల కాలంలోనూ తంజావూర్ ఆంధ్ర రాజుల కాలం లోనూ ఈ యక్షగానాలు వర్ధిల్లాయి.<br>**లేదా**<br>వీధి నాటకం : ఒకే పాత్ర ఆడుతూ, పాడుతూ, కథ వినిపించే దశ నుంచి ఒక్కొక్క పాత్రను ఒక్కొక్క వ్యక్తి ధరించి, నటించే దశకు పరిణతి చెందిన యక్షగాన ప్రబంధరూపమే వీధి నాటకం. దీనిని యక్ష నాటకమని, వీధి భాగవతమని, బయలాట అని కూడ<br>అంటారు. ఇది సంగీత, నృత్య నాటకం.<br>16 వ శతాబ్దంలోనే వీధి నాటకాలు<br>ప్రారంభమైనాయి. కాకతీయుల కాలంలో ప్రదర్శించిన క్రీడాభిరామం వీధి నాటకమే. ఆంధ్రప్రదేశ్ అంతటా కూచి పూడి వారి వీధి నాటకాలు ప్రదర్శింపబడ్డాయి. | 4 |
| 43 | | అ) సంగీతం, సాహిత్యం, చిత్రలేఖనం, శిల్పం, నాట్యం ఈ ఐదింటిని లలిత కళలని అంటారు.<br>ఆ) అల్లసాని పెద్దన, నంది తిమ్మన, తెనాలి రామలింగడు, మాదయ గారి మల్లన, రామరాజ భూషణుడు, అయ్యల రాజు రామభద్రుడు, పింగళి సూరన, ధూర్జటి వీరిని అష్టదిగ్గజ కవులని అంటారు. | 4 |

## KEY ANSWERS

తరగతి : 9 విషయం : తెలుగు ప్రథమ భాష **9/7**

| ప్రశ్న సంఖ్య | ఉత్తరం | ఉత్తరం వివరాలు | అంక విభజన |
|---|---|---|---|
| | | XIV. లేఖను రాయడం. | (1×5=5) |
| 44 | | తేది, స్థలం – 1 మార్కు<br>సంబోధన – 1 మార్కు<br>విషయానికి – 2 మార్కులు<br>ముగింపు, చిరునామా – 1 మార్కు | 5 |
| | | XV. వ్యాసమును రాయడం. | |
| 45 | | ఉపోద్ఘాతము – 1 మా<br>విషయానికి – 3 మా<br>ముగింపు – 1 మా | 5 |